తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
4 సెప్టెంబర్ 2025





# నగరానికి ఫుల్ ఫీవర్

## గ్రేటర్‌లో వైరల్ ఫీవర్ విజృంభణ: ఆస్పత్రుల్లో రోగుల రద్దీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (జనం సాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వైరల్ ఫీవర్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇటీవలి వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి, తలనొప్పి వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. గత మూడు నాలుగు రోజులుగా ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకరికి ఈ లక్షణాలు రాగానే కుటుంబ సభ్యులందరూ వరుసగా అనారోగ్యానికి గురవుతున్నారు.

**ఆస్పత్రుల్లో రద్దీ**

బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆస్పత్రులతో పాటు ఉస్మానియా, గాంధీ, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్స్‌లో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సాధారణ రోజులతో పోలిస్తే ఓపీల సంఖ్య 50 శాతం వరకు పెరిగినట్లు వైద్యాధికారులు తెలిపారు. చిన్నపిల్లల విషయంలో నిలోఫర్ ఆస్పత్రిలోనూ ఇలాంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. హైదరాబాద్ జిల్లా సర్వేలెన్స్ అధికారి డా. శ్రీహర్ష యాదవ్ మాట్లాడుతూ, చల్లని వాతావరణం కారణంగా ఫ్లూ లక్షణాలతో కూడిన కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు.

**ఆందోళన అవసరం లేదు: వైద్యులు**

వైరల్ ఫీవర్ కేసులు వాతావరణ మార్పుల వల్ల సీజనల్ వ్యాధులుగా వస్తున్నాయని, ఇవి వర్షాకాలం, చలికాలంలో సర్వసాధారణమని వైద్య నిపుణులు తెలిపారు. "గతంతో పోలిస్తే ఈసారి రోగుల సంఖ్య తక్కువగానే ఉంది. జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలతో వచ్చే రోగులు వైద్యులను సంప్రదించి, రెండు మూడు రోజులు విశ్రాంతి తీసుకుంటే త్వరగా కోలుకుంటారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు," అని నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రాజేంద్రప్రసాద్ అన్నారు.





# ఈటెల రాజేందర్‌ను కలిసిన ఘట్కేసర్ రైతులు

**ఘట్కేసర్, సెప్టెంబర్ 03 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం రైతు ఋణమాఫీ పథకం అమలు చేయకపోవడంతో ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసి అఖిలపక్ష పార్టీల రైతులు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు రామోజీ, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ బండారి శీనన్న, ధర్మారెడ్డి, ఎదులాబాద్ బీజేపీ సీనియర్ నాయకులు గట్టుపల్లి మల్లేష్, కొరముల బీజేపీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు రైతులకు మద్దతుగా పాల్గొన్నారు.

**మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం వినతి**

మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి, సిబ్బంది సహకారంతో ఈ సమస్యను ఏనుగు సుదర్శన్ రెడ్డి ద్వారా ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈటెల రాజేందర్ వెంటనే స్పందించి, సంబంధిత కేంద్ర మంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# 4000 కోట్లతో ఏటిసిఐటిఐల అభివృద్ధి

- 7.20 కోట్లతో హకీంపేటలో అధునాతన సాంకేతిక కేంద్రం
- రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





గోషామహల్ నియోజకవర్గం సుల్తాన్ బజార్ చౌదరి బాగ్‌లో ఏర్పాటయిన వినాయక పూజలో ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

హైదరాబాద్ (జనంసాక్షి)

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవిగౌడ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**తలకొండపల్లి సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తిర్మణి రవిగౌడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంతో పాటు 25 గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయాలనీ భాజపా పార్టీ ఆదేశాల మేరకు నాయకులు, లబ్దిదారులతో కలిసి నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి 20 నెలలు గడిచిన నేటికి నెరవేర్చడం లేదన్నారు. మహిళలకు రూ,2500 భృతి,కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం,వృద్ధాప్య పింఛన్ పెంపు,ఇంట్లో ఇద్దరు వృద్ధులకు నూతన పింఛన్,రైతులకు రైతు భరోసా,ఎకరాకు రూ,15 వేలు,నిరుద్యోగ భృతి,రూ,500 కే గ్యాస్ సిలిండర్,తదితర హామీల ఊసే లేకుండా పోయిందని ఎద్దేవ చేశారు.దేశంలో బిజెపి పాలనలో ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లు,స్మశాన వాటికలు,ప్రధాన రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శానమోని పాండు, నీలకంఠ పాండు, పద్మ అనిల్ ముదిరాజ్, హారికంత్, శాంతకుమారి యాదయ్య, దుగ్గపురం బాలకృష్ణ, పోతుగంటి మహేష్, గుండెమోని గణేష్ ,జాంగీర్, పద్మ గణేష్, పుట్ట నాగరాజు, దుగ్గపురం రవి,బొల్లా శ్రీను, యాదయ్య, రాము, మార్చ శివ, పుట్ట భరత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశేష పూజలు అందుకుంటున్న గణనాథుడు



**మల్కాజిగిరి,సెప్టెంబర్3(జనంసాక్షి):** మౌలాలి డివిజన్‌లో గణపతి నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. విభిన్న ఆకృతులలో వెలసిన గణనాథులు భక్తులను విశేషంగా అలరిస్తున్నాడు.శ్రీరామ సుధా నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లంబోదరుడు భక్తులచే విశేష పూజలు అందుకున్నాడు. మండపం దగ్గర ఆధ్యాత్మిక ప్రవచనలతోపాటు, ప్రత్యేక భజనలు, భక్తి గీతాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పూజా కార్యక్రమాలునిర్వహిం చుకుంటామని అసోసియేషన్ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. గురువారం రోజు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వామివారిని నిమజ్జనం చేస్తామని తెలిపారు. గణేష్ చతుర్థి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రత్యేక పూజలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, మంగళవారం ఏర్పాటు చేసిన భక్తి గీతాలు చిన్నారి అనర్గ పాడిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో స్థానిక కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మండప నిర్వాహకులు వారికి శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అనాథలకు చేయూత నివ్వాలి: ఆఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ బుధవారం సేవా కార్యక్రమా ల్లో భాగంగా శామీర్ పేట్ లోని మాతృ శ్రీ అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు..సమాజంలో అందరు సేవా కార్యక్రమాలు చేయ్యాలని, తద్వారా సేవే జీవిత పరమార్థం కావాలని కోరారు. ముఖ్యం గా విద్యార్థులు కూడా సేవా మార్గం వైపు పయ నించాలని తద్వారా వారు ఉన్నత విద్య పూర్తయిన తర్వాత మరింతగా సేవాభావం పెంపొందించే దిశగా అడుగులు వెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు మాతృ శ్రీ ఫౌండర్ ఆర్ నర్సింహా , నాయకులు ఉపాధ్యాయులు పి నర్సింహా రెడ్డి , వై వరున్, మానస పాల్గొన్నారు.

## లే మామిడిలో తీరనున్న కరెంటు కష్టాలు

- ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు



**కేశంపేట, సెప్టెంబర్ 3(జనంసాక్షి) :** మండల పరిధిలోని లేమామిడి గ్రామ పంచాయతీలో చాలా రోజుల నుండి గ్రామస్తులను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లే మామిడి, గాంధీ శంకర్ పల్లి, తుర్కలపల్లిలో విద్యుత్ పనులకు కావాల్సిన సామాగ్రి కోసం నిధులను మంజూరు చేశారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్ కు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామానికి కొత్త వెలుగులు తెస్తున్న నాయకుడు శంకరన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, నాయకులు ప్రకాష్ గౌడ్, వెంకటయ్య, పాల్గొన్నారు.

# రైతులకు నానో యూరియా,డిఏపిలతో అధిక దిగుబడులు

- మండల వ్యవసాయ అధికారి పోలప్ప



**బొంరాస్ పేట,సెప్టెంబరు 3 (జనంసాక్షి):** నానో యూరియా డిఏపిల వల్ల కలిగే ప్రయోజనాలను బుధవారం రైతులకు మండల వ్యవసాయ అధికారి పోలప్ప వివరించారు.ప్రతి సంవత్సరం యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో వారికి ఉపశమానం పొందడానికి నానో టెక్నాలజీ ఆధారిత యూరియా డిఏపి లు ఎంతగానో దోహదపడుతుంది.రైతులు నానో యూరియా డిఏపీలు వాడి పంటల్లో అధిక దిగుబడి సాధించాలి,నానో యూరియా,డిఏపిలు పంటలకు పోషకాలను సమర్థవంతంగా అందించే నానో టెక్నాలజీ ఆధారిత ఎరువులు,ఇవి సాంప్రదాయ యురియా మరియు డిఏపిలతో పోలిస్తే తక్కువ మోతాదులో ఉపయోగించి పంట అధిక దిగుబడితో రైతులకు లాభదాయకం.ముఖ్యంగా ఈ నానో ఎరువులు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి సహాయపడుతాయి.నానో యూరియా ద్వారా పంట ఉత్పాదకత 8 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది, ప్రధానంగా మొక్కలకు నత్రజని అందిస్తూ మొక్కల పెరుగుదలతో పాటు ఆకుల అభివృద్ధికి తోడ్పడుతుంది.ఈ నానో యూరియా సాంప్రదాయ యూరియాలాగా కాకుండా నేల ఆరోగ్యాన్ని,నేల యొక్క పిహెచ్ ని ప్రభావితం చేయకుండా నెలలో ఉండే సూక్ష్మజీవులు పెరుగుదలకు సహాయపడుతుం ది .ఎకరా విస్తీర్ణానికి 500 ml నానో యూరియా, లీటర్ నీటికి 2-4 ml కలిపి పంట పెరుగుదల సమయంలో నాప్సాక్స్ స్ప్రేయర్, బూమ్స్ స్ప్రే యర్,పవర్ స్ప్రేయర్ లేదా డ్రోన్ ద్వారా పిచికారి చేయాలి.అంతే కాకుండా ముఖ్యంగా తృధాన్యాలు, పప్పులు, పండ్లు మరియు కూరగాయలు వంటి వివిధ పంటలకు నానో యూరియా ను ఉపయోగించవచ్చు.నానో డిఏపి,భాస్వరం, నత్రజని రెండిటిని అందించడం ద్వారా పంటలకు సమతుల్య పోషకాహారం లభించేలా చేస్తుంది. ముఖ్యంగా వివిధ రకాల పంట పొలాల కు నానో యూరియా డిఏపిల తగిన మోతాదులో పిచికారి చేసి అధిక దిగుబడును సాధించాలి. నానో యూరియా యొక్క ఒక బస్తా సాంప్రదాయ యూరియాకు సమానంగా నానో యూరియా పని చేస్తుంది. నానో యూరియా వాడకం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చు. ఇది కేవలం 500 మిల్లీలీటర్ల బాటిల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. సాంప్రదాయ యూరియా బస్తాలను పొలాలకు చేరవేయడంలో ఉన్న ఇబ్బందులు నానో యూరియా విషయంలో ఉండవు. సాంప్రదాయ యూరియాలో కేవలం 30% మాత్రమే మొక్కలు గ్రహిస్తా యి.కానీ నానో యూరియా వాడకం వల్ల మొక్కలు ఎక్కువ పోషకాలను పొందుతాయి.

## ముసాయిదా ఓటరు తుది జాబితా విడుదల



**కొడంగల్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** కొడంగల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబి తాను మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీడీఓ ఉషశ్రీ ,ఎంపీఓ జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి విడుదల చేసి నోటీసు బోర్డులో ప్రదర్శించారు.మండల కేంద్రంలో 222 వార్డులలో మొత్తం ఓటర్లు 32205 మంది ఉండగా అందులో పురుషులు 15782 స్త్రీలు 164 23 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు.

## కేసిఆర్ పై సిబిఐ విచారణను వ్యతిరేకిస్తూ బొంరాస్ పేట,దుద్యాలలో బీఆర్ఎస్ నిరసన



**బొంరాస్ పేట,దుద్యాల,సెప్టెంబరు 3(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కేసీఆర్ పై సిబిఐ విచారణను వ్యతిరేకిస్తూ బొంరాస్ పేట మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తా, దుద్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి,చాంద్ పాషా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.రైతులకు మేలు చేయాలని కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఒకే చోట కుంగిపోవడంతో మొత్తం ప్రాజెక్టుని తప్పు పట్టడం సరైనది కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు చేరి నారాయణరెడ్డి,మహేందర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,మడిగే శ్రీనివాస్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**మల్కాజిగిరి,సెప్టెంబర్3 (జనంసాక్షి):** మౌలాలి డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ యువత వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి నాథపురం లో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి మల్కాజిగిరి అడిషనల్ డిసిపి వెంకట రమణ విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాలనీ ఫౌండర్ మెంబర్ మాజీ అధ్యక్షులు వగ్గు చంద్రశేఖర్ రావు ఆయనను శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదన్న అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీర్ సావర్కర్ యూత్ సభ్యులు బర్కల హరీష్ రెడ్డి, చిందం అజయ్, కిరణ్ గౌడ్,వగ్గు కార్తీక్,వగ్గు సాయి తేజ, ధీరజ్, వెంకట్, మిట్టపల్లి రాకేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, రాహుల్ గౌడ్, యశ్వంత్ గౌడ్, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్



**దోమ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్అన్నారు. బుధవారం దోమ మండల పరిధిలోని గొట్ల చెల్క తాండ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయనిఅన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి, సురేష్ పాల్గొన్నారు.

## గణనాథుడి ప్రత్యేక పూజల్లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



**నిజాంపేట్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ బస్తీల్లో ఏర్పాటుచేసిన గణనాథుడి మండ పాలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో లాల్ బహదూర్ ఇందిరమ్మ కాలనీ నగర్, వివేకానంద నగర్ కాలనీ, డాక్టర్ బస్తిల లోని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, మాజీ కాంటెస్టెడ్ సర్పంచ్ కోటేశ్వర్ రావు, కొత్తగూడెం యాదగిరి, శంకర్, సాకలి నాగేష్ , కృష్ణ, లింగారెడ్డి, గడ్డం శ్రీను, ప్రసాద్. సాయి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి ఉత్పత్తిదారులకు వినాశకరం

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ,సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి ఉత్పత్తి దారుల జీవనోపాధికి వినాశకరంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, కొడంగల్ లోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని, 50 శాతం వరకు దిగుమతి సుంకాన్ని తిరిగి విధించాలన్నారు, ఎం ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన ఖర్చు సూత్రాన్ని ఉపయోగించి సేకరణకు చట్టపరమైన హామీతో లెక్కించిన క్వింటాలుకు 10,075 జీతభత్యాల మద్దతు ధరని ప్రకటిం చాలన్నారు, రైతులకు అనుకూలంగా పనిచేసేలా చూడటానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క తక్షణ పునర్నిర్మాణం చేసి తక్షణ చెల్లింపుతో తగిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు, రైతుల ఆత్మహత్యల వల్ల ప్రభావి తమైన కుటుంబాలకు ప్రత్యేకమైన సహాయ ప్యాకేజీని ప్రారంభించడం 25 లక్షల రూపాయల పరిహారం, పిల్లలకు పూర్తి విద్య సహాయం, జీవనోపాధి మద్దతు చేయాలన్నారు, రైతుల పంటలు దెబ్బతినడంతో, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు ఆత్మహత్యల నివారణ కోసం పంట రుణాలు, వ్యవ సాయ పరికరాలు, యంత్ర రుణాలు ఇవ్వాలన్నారు, రైతులపై ఉన్న అన్ని బకాయి రుణభారాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు, ఎన్ఆర్ఈజీఎస్‌కు తగిన నిధులు అందించి వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలను కాపాడాలన్నారు, ఉపాధిహామీ కూలీలకు 200 రోజుల పని 600 వేతనంగా చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబ్యానాయక్, శంకర్ నాయక్ , లోక్య నాయక్. మోహన్ నాయక్. జైపాల్. శివకుమార్. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ,పీఎంశ్రీ విద్యను అంగన్వాడీలలోనే నిర్వహించాలని తిరుపతి రెడ్డికి వినతి



**బొంరాస్ పేట,దుద్యాల సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** దుద్యాల మండలం గౌరారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నూతన భవన ప్రారంభోత్స వానికి వచ్చిన కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డికి అంగన్వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు.ఐసిడిఎస్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని,అంగన్వాడీ టీచర్లకు అదనంగా అప్పగించిన బిఎల్ఓ బాధ్యతల నుండి మినహాయింపు నివ్వాలని ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని వినతి పత్రం అందజేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో అడ్మిషన్లు పెంచండి

- ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు



**హయత్ నగర్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల – డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో అడ్మిషన్స్ పెంచడం కోసం ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ కళాశాలకు విచ్చేశారు. స్టడీ సెంటర్లోని కౌన్సిలర్లను ఉద్దేశించి అడ్మిషన్ల పెంపుదలకు చేయవలసిన కృషి గురించి వారు వివరించారు. స్టడీ సెంటర్ లో బిబిఏ, బిఎల్ఐసి, పిజి కోర్సులను ప్రవేశపెడతామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలోని వివిధ విషయాలను తెలియజేశారు. కళాశాలలోని స్టడీ సెంటర్లో గల కోర్సుల గురించి వారు వివరించారు. ప్రస్తుతం కళాశాలలోని స్టడీ సెంటర్లో మొత్తం 1987 అడ్మిషన్లు ఉన్నాయని వారు తెలియజేశారు. ఈ విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు 545కు చేరుకున్నాయని వారు తెలిపారు. ఈ అడ్మిషన్లను సెప్టెంబరు 12వ తారీఖులోగా వెయ్యికి చేర్చాలని డాక్టర్ బానోతు ధర్మానాయక్ కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. నర్సయ్య, కౌన్సిలర్లు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

# 70 ఏళ్ల వృద్ధుడికి విజయవంతంగా మైక్లిప్ శస్త్రచికిత్స

- తీవ్రమైన గుండె వ్యాధి నుండి కోలుకున్న రిటైర్డ్ ఉద్యోగి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల్లో భారత దేశపు మొట్ట మొదటి మేక్ ఇన్ ఇండియా మైట్రల్ క్లిప్(మైక్లిప్) శస్త్రచికిత్స విజయ వంతంగా నిర్వహించినట్లు ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డి యాలజిస్ట్ డా. ఎం.సాయి సుధాకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. తీవ్రమైన మైట్రల్ రిగర్జిటేషన్(ఎంఆర్)తో బాధ పడుతున్న ఓ 70 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగికి గుండె కింది గది నుండి పై గదికి రక్తం వెనక్కి లీక్ అవుతు ందని, కాలక్రమేణా ఈ వ్యాధి తీవ్రమై రోజువారీ పనులు కూడా చేసు కోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటివరకు కేవలం అమెరికాలో తయారైన మైట్రల్ క్లిప్స్ మాత్ర మే భారత దేశంలో లభ్యమయ్యేవని, కానీ అవి అధిక ఖర్చుతో ఉండటంతో, చాలా మందికి అందుబాటులో ఉండేవి కావన్నారు. ఈ ఏడాది జూన్‌లో భారత దేశానికి చెందిన మెరిల్ సంస్థ దేశీయంగా అభివృద్ధి చేసిన మైక్లిప్ పరికరాన్ని నియంత్ర ణ అనుమతులు తర్వాత ప్రారంభించిందని తెలిపారు. దీంతో అందుబా టులోకి రావడంతో రోగికి చికిత్స సాధ్యమైం దన్నారు.

# ముప్పు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యనగర్ కాలనీ అసోసియేషన్



**కాప్రా సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** నాగారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు హెచ్ఎంటీ సూర్యనగర్ కాలనీ నూతనంగా ఏర్పడిన కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షుడు రోడ్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రధానంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, శుభ్రతా సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరారు. కాలనీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని, అధికారులతో సమన్వయం చేసి సమస్యలు త్వరగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ముప్పు మాట్లాడుతూ, కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. పాల్గొన్నారు .

# బీసీ సమాజానికి 42 శాతం ఎంతో అవసరం



**మొయినాబాద్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** బీసీ సమాజానికి దిశానిర్దేశం చే యడం ఎంతో గర్వకారణం అని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం యూత్ కాంగ్రె స్ మాజీ అధ్యక్షుడు ఎలిగెపల్లి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ..దేశ రాష్ట్ర స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గానికి తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. బీసీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం కాదని అన్నారు. ఇది బీసీల రాజకీయ భవిష్యత్తు అని తెలిపారు. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు ఇప్పటి వరకు రాష్ట్రంలో అధికారం పంచుకునే స్థితికి ఎదగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రాబోతున్న ఈ బీసీ బిల్లు తెలంగాణ రాజకీయాలనే కాదు దేశ రాజకీయాల దిశ దశను మార్చుతుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి నగరం వరకు బీసీలు నాయకులుగా ఎదుగు తారని పేర్కొన్నారు.రానున్న కాలంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి బీసీ అయ్యే అవకాశం ఉందన్నారు. రిజర్వే షన్ శాతం బట్టి చూస్తే ప్రభుత్వమే ఈ కల్పన కల్పిస్తుందని తెలిపారు. ఈ బిల్లు ను కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు గవర్నర్ ఆమోదిస్తే బీసీలకు న్యాయం చేసిన వారు అవుతారని పేర్కొన్నారు.

# ఇనార్బిట్ మాల్ సైబరాబాద్‌లో క్రాస్వర్డ్ బుకథాన్, ఓనమ్ వేడుకలు

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ ఈ సీజన్‌లో వరుస శక్తివంత మైన సంఘటనలు, అనుభవాలతో దుకాణదారు లను, కుటుంబాలను ఆహ్లాదపరచడానికి సిద్ధంగా ఉందని ఆ మాల్ ప్రతినిధి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మాల్, క్రాస్వర్డ్ సహకా రంతో సెప్టెంబర్ 7 వరకు క్రాస్వర్డ్ బుకథాన్ ను హోస్ట్ చేస్తోందన్నారు. విస్తృత శ్రేణి శైలులు, ఉత్తే జకరమైన డిస్కౌంట్లలో లక్షలకు పైగా శీర్షికల తో, ఇది అన్ని వయసుల పుస్తక ప్రియులకు అందు బాటులో ఉంటుందని అన్నారు. పండుగ ఉల్లాసానికి జోడించి, ఇనార్బిట్ సైబరాబాద్ సెప్టెంబర్ 6, 7 తేదీలలో ఓనమ్ ను ప్రత్యక్ష సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ ప్రదర్శనల శ్రేణితో కేరళ యొక్క హార్వెస్ట్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నట్లు చెప్పా రు. సందర్శకులు చెండా మేలమ్ యొక్క రిథమిక్ బీట్స్, మోహినియట్టం యొక్క మనోహరమైన కదలికలు, కథకళి యొక్క గొప్పతనాన్ని, ఓనమ్ యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని అతిథులను ముంచెత్తుతున్న మనోహరమైన సంగీతం, పండుగ అలంకరణతో పాటు ఆనందించవచ్చని అన్నారు. సమకాలీన రూపకల్పనతో కలకాలం హస్తకళను మిళితం చేసే సున్నితమైన చక్కటి ఆభరణాల సేకరణలను అందించే ప్రీమియం డైమండ్ బ్రాండ్ ఆకేరా రాకతో మాల్ తన సమర్పణలను విస్తరిస్తూ నే ఉందన్నారు.

సందర్శకుల కోసం షాపింగ్, జీవన శైలి అనుభవాన్ని మరింత పెంచుతుందని,ఈ ఉత్తేజకరమైన సంఘటనలు, స్టోర్ లాంచ్‌లతో, ఇనార్బిట్ సైబర్‌బాద్ షాపింగ్, వినోదం, వేడుకల కోసం వన్ స్టాప్ గమ్యస్థానంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మాజీ సర్పంచ్ రాచన్న ను పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై శంకర్ పల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నమర్పల్లి మండల పరిధిలోని కాల్ ఖోడ మాజీ సర్పంచ్ రాచన్న ను బుధవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్ల కు అడిగి తెలుసుకున్నారు. రాచన్న త్వరగా కోలుకోవాలని అన్నారు. ఆయన వెం ట రాములు యాదవ్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, మర్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, పాల్గొన్నారు.

# ఉర్దూగర్ షాదిఖానకి భూమి పూజ చేసిన తిరుపతిరెడ్డి



**కొడంగల్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు పెద్ద పీట వేస్తుందని కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో ఉర్దూగర్ షాదిఖానకు 2కోట్ల 50 లక్షల రూపాయల తో భూమి పూజ చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాదారంప్రశాంత్ ,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముకు, పిసిసి మెంబర్ ఎండి యూసుఫ్,పట్టణ అధ్యక్షుడు నహీం, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణం రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆషిఫ్ ఖాన్,మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్,అధికారులు, మైనార్టీ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులపై కావాలని కక్ష కట్టిన బీజేపీ ప్రభుత్వం

- కొడంగల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్



**కొడంగల్ ,సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** బీజేపీ పాలిత రాష్ట్రలు మహా రాష్ట్ర,ఆంధ్రప్రదేశ్‌లో యూరియా సమస్య ఎందుకు లేదు కేవలం తెలంగాణలోనే ఎందుకు ఉంది అనేది ప్రజలు గమనించగలరాని కొడంగల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణకు రావలసిన మూడు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు రాకుం డా అడ్డుకుంటున్న బీజేపీ నాయకులు.తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నం చేస్తూ, బీజేపీకి వత్తాసు పలుకుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతి రెడ్డి నాయకత్వంలో అన్ని మండల జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపిటిసి, సర్పంచ్, స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని దీమ వ్యక్తం చేశారు.

# సర్పంచ్ ఎన్నికలకు ముందే పింఛన్ల పెంపు...?




**ఘట్కేసర్ సెప్టెంబర్, 3 (జనంసాక్షి) :** పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరి తెలంగాణలో పెన్షన్ల పెంపుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6వేలు చొప్పున పింఛన్ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినదీ అందరికి తెలిసినదే.. అధికారం చేపట్టి దాదాపు 20 నెలలైనా ఇది అమలు కాలేదు. ఒక పక్క మంద కృష్ణ పింఛందరులను చైతన్య పర్చడం జరుగుతుండటం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వాని కి ప్రతీకుల వాతావరం కనిపిస్తుండటం, పింఛన్దారులకు వివిధ సంఘాలు మద్దత్తు తెల్పటంతో, ఈ విషయంలో ప్రభుతంపై పలు సామాజిక వర్గాలు అసంతృతిని వ్యక్త పరుస్తున్ననట్లు సమాచారం. ఇప్పటికే పింఛన్దారుల్లో అసంతృప్తి వచ్చింది. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలకు ముందే అన్ని రకాల పింఛన్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు చర్చ సాగుతుంది.

# ఉత్తర ప్రదేశ్ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్‌ను ఘనంగా సన్మానించిన ఉప్పల, పబ్బ



**కాప్రా , సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** ఉత్తర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి మరియు వృత్తి విద్య శాఖ మంత్రి , ఐ వి ఎఫ్ సెంట్రల్ కమిటీ అడ్వైజర్ కపిల్ దేవ్ అగర్వాల్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ శేఖర్ గుప్తా . మంత్రికి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు దేశ వ్యాప్తంగా వున్న ఆర్య వైశ్యుల అభివృద్ధికి అమలు చేయాల్సిన కార్యాచరణ మీద చర్చించడం జరిగింది. కపిల్ దేవ్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఆర్య వైశ్యులు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.తమ హక్కుల కోసం పోరాడాలని ఆయన అన్నారు.రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆయన చెప్పారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త, పబ్బ శేఖర్ మాట్లాడుతూ.. ఆర్య వైశ్యులకు అన్ని విధాలా అండగా ఉంటాను అని త్వరలోనే లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్య వైశ్యులు అందరూ పోటీ చేసి తమ సత్తా చాటాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సంతులిత అభివృద్దే తన ధ్యేయం

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర, సంతులిత, నిర్మాణాత్మక అభివృద్ధి తన అంతిమ ధ్యేయమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ బి బ్లాక్, రాజరాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ, కొల్లా లగ్జరియా విల్లావస్ నుండి హుందాయి షోరూం వరకు 2.50 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తల పెట్టిన సిసి రోడ్డు నిర్మాణపు పనులకు డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి బుధవారం పిఎసి చైర్మన్ అరికపూడి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకు స్థాపన గావించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిలో పరిగెత్తేలా... నిర్మాణాత్మక అభివృద్ధికి శ్రీకారం చుట్టి ముందుకు సాగడం జరుగుతుందన్నారు. కొండాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానని, ఈ క్రమంలోనే ప్రస్తుతం రెండున్నర కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించి రాఘవేంద్ర కాలనీ బి బ్లాక్, రాజరాజేశ్వరి నగర్, ఓయు కాలనీ తదితర ప్రాంతాల లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణపు పనులను, బిటి రోడ్ల నిర్మాణపు పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఒక ప్రాంత అభివృద్ధి జరుగుతుందంటే అది చాలా సంతోషకరమైన విషయం అని, తద్వారా ఆ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన, కాలనీ వాసులకు సమస్యల నుండి ఉపశమనం లభించినట్టేనన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఎసి చైర్మన్ అరికపూడి ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలు ఆయా కాలనీల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, రవాణా సౌకర్యానికి తోడ్పాటు అందించే సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులను నాణ్యతాప్రమాణాలతో చేపట్టాలని, పనుల విషయంలో ఎక్కడా రాజి పడకూడదని ఆయన అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. కాగా రాఘవేంద్ర కాలనీ పి బ్లాక్ పరిధిలో గెలాక్సీ అపార్ట్మె ంట్ గేటు నుండి వేదాన్ష్ ఎలిసన్ వరకు 17.50 లక్షల రూపాయలతో చేపట్ట నున్న సిసి రోడ్డు పనులకు, రాజరాజేశ్వరి కాలనీలో అవంతిక అపార్ట్మెంట్స్ నుండి ఎన్ సి ఆర్ నవ్య అపార్ట్మెంట్ వరకు 19.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులకు, ఓయూ కాలనీ పరిధిలో 1.08 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణపు పనులకు, కొల్లా లగ్జరియా విల్లాస్ నుండి హుందాయి షోరూం వరకు 1.05 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు ని ర్మాణం పనులకు కార్పొరేటర్ తో కలిసి పిఎసి చైర్మన్ అరికపూడి ప్రారం భోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృత్వానికి ఎంతగా దోహదపడతాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ

– కాప్రాలో షటిల్ కోర్టు మంత్రి,ఎమ్మెల్యే




**కాప్రా, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** క్రీడలు మనసిక ఉల్లాసానికి,ధృవత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ కందిగూడలో ఏర్పాటుచేసిన ఫైర్ ర్యాలీ బాడ్మింటన్ అకాడమీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ మాధవి, పీవీఎస్ఎస్ఎన్. మూర్తిలతో కలిసి జ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఫైర్ ర్యాలీ బాడ్మింటన్ అకాడమీని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మానవ జీవితంలో క్రీడలు లేకపోతే అనేక రకాల వ్యాధులు వస్తాయని, నిరంతరం వయసుతో భేదం లేకుండా ప్రజలు, యువతీ యువకులు, విద్యార్థులు, అందరూ రోజూ ఒక గంట సేపు ఏదో ఒక ఫిజికల్ ఆక్టివిటీలో ఉండాలని తమతమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కోరారు. ఫైర్ ర్యాలీ బాడ్మింటన్ అకాడమీ బాగా పాపులర్ కావాలని చాలా మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి బ్యాడ్మింటన్ నేర్చు కోవాలని ఆకాంక్షించారు. అనంతరం కాసేపు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో మంత్రి దామోదర రాజనర్సింహ షటిల్ రాకెట్ చేతబట్టి బ్యాడ్మింటన్ ఆడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, ఇంద్రయ్య మురళి పంతులు పాల్గొన్నారు.

# కారు బోల్తా పడి యువకుడు అక్కడికక్కడే మృతి



**చేవెళ్ల, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** కారు బోల్తా పడి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ శిరీష తెలిపిన వివరాల ప్రకారం ...చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని మారు తీనగర్ కాలనీకి చెందిన గుడిపల్లి నితీష్ రెడ్డి (23) మంగళవారం రాత్రి వినా యక అసోసియేషన్ వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అర్ధరాత్రి 12.15 గంటల సమయంలో నితీష్ రెడ్డి తన కారు (నంబర్ టిజి 07 బి 5999 లో పొలం వద్ద మోటార్ ఆఫ్ చేయడానికి వెళ్లాడు. అయితే తిరిగి ఇంటికి రాలే దు. బుధవారం ఉదయం 6.30 గంటలకు గ్రామస్తుడు కనకమామిడి మల్లారెడ్డి తన పొలం వెళ్తుండగా, పెద్దవాగు దగ్గర కారు బోల్తా పడి కనిపించింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని నితీష్ రెడ్డిని బయటకు తీసి చూడగా తలకు తీవ్ర గాయంతో అప్పటికే మృతిచెం దిన ట్టు గుర్తించారు. వర్షం కారణంగా మట్టి రోడ్డు జారి కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతోనే ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# చౌదర్పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండావిష్కరణ కార్యక్రమం



**యాచారం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** యాచారం మండలం చౌదర్పల్లి గ్రా మంలో తెలుగు దేశం జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు గౌర నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎన్నికల్లో యాచారం మండ లంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి సత్తా చాటుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ ద్వారానే రాజకీయ చైతన్యం వచ్చిందని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగల కృష్ణ, జక్కరామిరెడ్డి, మెట్టు దామోదర్ రెడ్డి,నక్క మహేందర్ యాదవ్,కొంగర వెంక ట్ రెడ్డి, లతీఫ్, నక్క వెంకటేష్, సభావత్ అర్జున్, ఇంజమల్ల దాసు, కొంగర జంగయ్య, కొమ్ము యాదయ్య, పాల్గొన్నారు.